# సోజీపేటలో సన్న బియ్యం పంపిణీలిదుర్గారెడ్డి.



**వాస్తవ తెలంగాణ న్యూస్ లిరిపోర్టర్ రవికుమార్.** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పేదవారి ఇంటికి సన్న బియ్యం చేరుతాయని కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి అన్నారు, సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ఇసోజిపేట గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ- సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారంగా ప్రారంభించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలకు సన్నబియ్యాన్ని అట్టహాసంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ కోసం చిత్తశుద్ధితో వ్యవహరిస్తామని ఇచ్చిన అనేక హామీలను దశలవారీగా నెరవేర్చడం ఖాయమని అన్నారు ప్రతిపక్షాలు అధికారం కోల్పోయి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారి మాటలను నమ్మితే తెలంగాణ ప్రజలు మరోసారి మోసపోవడం ఖాయమని తెలిపారు ఈ కార్యక్రమంలో పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ, ఆర్ ,ఐ సయ్యద్ దావూద్, స్పెషల్ ఆఫీసర్ బాలాజ్, ఎంపీడీవో ఆనంద్ మేరీ, పి,డి చలపతిరావు మండల్ ఉపాధ్యక్షులు అంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయకుని గోవర్ధన్, రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ చర్ల దశరథ్ రెడ్డి, మండల్ యూత్ అధ్యక్షులు ఉదయ్, మాజీ ఎంపీటీసీ నాయకుని రవికుమార్, గ్రామ అధ్యక్షులు మున్నూరు మాణిక్యం ,ఉపాధ్యక్షులు గణపతి, సుఖేందర్ రెడ్డి, బొంతిరెడ్డి గారి నారాయణరెడ్డి, తలారి యాదగిరి, డీలర్ రవికుమార్, లకుడారం యాదిరెడ్డి, నీరుడి కృష్ణ, చింతలపల్లి భూమయ్య దూదేకుల మైబుసాబ్, షాన్ పాషా గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ





**తెలంగాణ లో ఈ పథకం దేశానికే ఆదర్శం అంటున్న మండల అధ్యక్షుడు నత్తి దశరథ్**

**చౌటకూర్ //వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఏప్రిల్ 04** ఆందోల్ శాసనసభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం పుల్కల్ చౌటకూర్ మండలంలోని గంగోజిపెట్, గోగ్గ లూర్ చౌటకూర్ గ్రామాల రేషన్ షాపులలో సన్న బియ్యం పథకం అమలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నత్తి దశరథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం అమలు పథకాన్ని దేశానికి ఆదర్శంగా నిలుస్తు ందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఎన్నికలలో ఇచ్చిన హామీలే కాకుండా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడు తుందని కొనియాడారు మంత్రి దామోదర రాజనర్సింహ పాలన రాష్ట్రం లోనే ఆందోల్ నియోజకవర్గం మొదటి స్థానం లో నిలుస్తుంది అని అన్నారు. సన్న బియ్యం పథకం నిరుపేదల కళ్ళలో ఆనందం నింపిందని అన్నారు. ఈ సందర్భంగా చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు గ్రామ గ్రామాన ప్రజలు ఇట్టి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ గ్రామ శాఖ అధ్య క్షుడు బాలా గౌడ్, డీలర్ సరిత ప్రసాద్, రాజా గౌడ్, శ్రవణ్ భాస్కర్ ప్రకాష్ అక్బర్ బాల నాగే ష్శివరాజుమహిళలుతదితరులుపాల్గొన్నారు

# ఇరుపార్టీల సమన్వయ లోపం తో నిలిచినా కళ్యాణ లక్ష్మీ చెక్కులు..

**పంపిణి చేయండి చేంద్రారెడ్డి మాజీ చైర్మన్..**



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ,బిజేపీ నాయకులు కౌకుట్ల చంద్రారెడ్డి... గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన కళ్యాణ లక్ష్మి చెక్కులను వెంటనే పేద ప్రజలకు మళ్లీ అందించాల్సిందిగా కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ, నాగారం మున్సిపాలిటీ పరిధిలో 80 చెక్కులు మరియు కీసర ఆర్డీవో డివిజన్ పరిధిలో సుమారు 2000 చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం, స్థానిక మేడ్చల్ ఎమ్మెల్యే టీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే కావడం వల్ల, ఇరువురి పార్టీల సమన్వయలోపం వల్ల చెక్కుల పంపిణీ సమయానికి మంజూరు చేయకపోవడంతో ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. దీనిపై ప్రభుత్వం త్వరగా స్పందించి పెండింగ్‌లో ఉన్న చెక్కులను వెంటనే పంపిణీ చేయాల్సిన అవసరం ఉందని ఆర్డీవో తెలియజేశారు. ఈ విషయంపై ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి స్పందిస్తూ, తగిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత ఎమ్మార్వోలకు వెంటనే ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బిజ్జా శ్రీనివాస్ గౌడ్, బుద్దవరం లక్ష్మీ, మరియు నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజ్ యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా శివంపేట్ జెడ్పి హై స్కూల్ వార్షికోత్సవం





**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఏప్రిల్ 04** మండలంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ మాట్లాడుతూ పి ఎం ఎస్ ఆర్ ఐ పథకానికి ఎంపికైన ఈ సంవత్సరంలో అనేక కార్యక్రమాలు జరిగాయని ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులను స్టడీ ట్రిప్ పై హైదరాబాద్లోని విజ్ఞానక కేంద్రం సందర్శించడం సింగూర్ డ్యాం జెన్కో ఇలా అనేక కార్యక్రమాలు పి ఎం ఎస్ ఆర్ ఐ పథకాల కింద చేపట్టారు దీనిలో భాగంగా శు క్రవారం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు గ్రామ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి మాజీ ఎంపిటిసి కిరణ్ గౌడ్, సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించడానికి ముందుంటామని అన్నారు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా చౌటకూర్ మండల తాసిల్దార్ మన్నె కిరణ్ కుమార్ ఎంపీడీవో శంకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు విద్యార్థులు సమయపాలనతో చదువుతూ గ్రామానికి పాఠశాలకు మంచి పేరు విద్యార్థులు అన్ని రంగాలలో ఎదిగి లక్ష్యాలను సాధించాలని కోరారు అనంత సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులను ప్రజా ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ అబ్దుల్ ఖదీర్ ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి కిరణ్ గౌడ్ స్కూల్ గ్రామస్తులు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు

# మహనీయుల ఉత్సవ కమిటీ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి

**కాప్రా, (జవహర్ నగర్ వాస్తవ తెలంగాణ న్యూస్):** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 05/04/2025 శనివారం రోజున డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి కార్యక్రమం ఉదయం 9 గంటలకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాల చౌరస్తాలో జయంతి ఉత్సవ కార్యక్రమం నిర్వహించబడును కావున జవహర్ నగర్ లోని మున్సిపల్, రెవిన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు, కుల సంఘ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, మీడియా మిత్రులు, పత్రికా సోదరులు, మహిళా సోదరీ,




సోదరీమణులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి జయంతి వేడుకను జయప్రదం చేయగలరని కోరుతున్నాము. ఉత్సవ కమిటీ జవహర్ నగర్.

# జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై పెరుగుతున్న దాడులు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి.** జిల్లాలో ఎస్సీ ఎస్టీ పై జరుగుతున్న దాడులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అరెస్టు చేయాలని ఈరోజు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గారిని బాధితులతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలని బాధితులు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ గారిని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల దుర్గాప్రసాద్, తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండపురం జగన్, గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ సీనియర్ నాయకులు అనంతయ్య అంబేద్కర్ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతురాజు పవన్ ఎంబిసి సంఘం జిల్లా అధ్యక్షులు హనుమంతు. రామ్ జోషి బాధితులు పల్లె సంజీవయ్య మోహన్ రాజు మరియు జిల్లా నాయకులు సత్యానందం వీరేందర్ జిల్లా సురేష్ తదితరులు పల్లె సంజీవయ్య మోహన్ రాజ్ మరియు జిల్లా నాయకులు సత్యానందం వీరేందర్ జిల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ క్రింది ప్రాంతాల్లో కరెంట్ కూ అంతరాయం.



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ..వేసవి కార్యాచరణ ప్రణాళిక పి ఎం ఐ పనులు %ఁ% కింది ఫీడర్లపై డిసి వర్క్స్ కారణంగా కింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లేదు 1) లికీసర సబ్‌స్టేషన్ నుండి ఉదయం 09:00 నుండి ఉదయం 10:00 వరకు 11కేవీ అంకిరెడ్డిపల్లి ఫీడర్ పరిధి లో కవర్ చేయబడిన ప్రాంతాలు: అంకిరెడ్డిపల్లి, శివాజీ నగర్, కీసర గుట్ట రోడ్డు, సినిమా థియేటర్, మల్లికార్జున నగర్, వి ఆర్ ఆర్ వెంచర్, లలిత ఫంక్షన్ హాల్, రిజిస్టర్ ఆఫీస్, చంద్ర గిరి కాలనీ. కీసర గ్రామం ఏ జి ఎల్. 2) 11 కేవీ చీర్యాల్ లక్ష్మి ఫీడర్ లి కీసర సబ్‌స్టేషన్ నుండి 10:00 ఉదయం నుండి 11:00ఉదయం వరకు కవర్ చేయబడిన ఈ ప్రాంతాలు: కుందన్‌పల్లి, గోదుమకుంట, కుందన్‌పల్లి ఏ జి ఎల్ గోదుమకుంట ఏ జి ఎల్, సాయి కాలనీ, వికలాంగుల కాలనీ, రామలింగేశ్వర్ కాలనీ, కుందన్‌పల్లి 3) కీసర సబ్ స్టేషన్ నుండి 11కేవీ వర్ధన ఫీడర్ 10:00 ఉదయం నుండి 11:00ఉదయం వరకు, కవర్ చేయబడిన ప్రాంతాలు: పాత కలెక్టర్ కార్యాలయం, పరిది లో కరెంటుకు అంతరాయం కలుగుతుంది అని విద్యుత్ సంబంధిత అధికారులు తెలిపారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన : మంత్రి దామోదర్ రాజనర్సింహ.



**విద్యార్థులు సమాజం గర్వించేలా ఉన్నత స్థానానికి ఎదగాలి...**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య, సమపాళ్లలో మెనూ అందించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. తూప్రాన్ టోల్గేట్ దగ్గర ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ బాలుర పాఠశాలలో శు క్రవారం మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి, సంబంధిత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి మెనూ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యాసామర్థ్యాలను, ప్రశ్నలతో జవాబులతో పరీక్షించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, పాఠశాలల్లో వసతులు సరిగా ఉన్నాయా సంబంధిత విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి సానుకూల సమాధానం రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మంచిగా చదువుకుని వృద్ధిలోకి వచ్చి ఇటు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తల్లితండ్రులు , సమాజం గర్వించే విధంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ , గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, ఆంక్ష రెడ్డి, ఆర్డీవో జయ చంద్రారెడ్డి, తాసిల్దార్ విజయలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, భాస్కర్ రెడ్డి, పల్లెర్ల రవీందర్, జిన్నా భగవాన్ రెడ్డి, నందాల శ్రీనివాస్, మామిండ్ల కృష్ణ, ప్రిన్సిపల్ మురళి,ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఆదుకోవాలి.




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ పడినది.** అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని కేవలం కిషన్ భవన్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అధికారులు క్షేత్రస్థాయి వెళ్లి పంట నష్టం వివరాలు స్వీకరించాలని కోరారు సమావేశంలో, పాల్గొన్నటువంటి పెద్దలకు అందరికీ రైతులకు మేలు జరిగే విధంగా ఉండాలని లేదంటే రైతులకు కీడు చేసే విధంగా ఉండకూడదని వారు తెలిపారు. ప్రతి పనికి రమ్మని వారు ప్రభుత్వం పనిలో పనిలో వ్యవసాయదారుడుకి మోసం చేస్తున్నటువంటి విషయాన్ని గమనించలేకపోతున్నారని వారు తెలిపారు. ఎటు పోయినా ఉద్యోగస్తులకు మేలు అవుతుంది కానీ రైతులకు ఎమ్మెల్యే కుండా జరిగిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని పంటలకు వారు చెప్పిన రేటు పెడతారు గానీ వ్యవసాయదారుడు పండించిన పంటకు మేము చెప్పిన రేటు ఎందుకు పెట్టట్లేదని వారు మండిపాటు పట్టారు. ప్రతి విషయంలో వేశాధారణకి తప్ప అందరికీ మేలు జరుగుతుందని జయరాజ్ డిమాండ్ చేశారు. ఏది ఏం చేసినా ప్రజలకు మేలు చేసే విధంగా పనులు చేయాలని ఏ ప్రభుత్వం వచ్చినా రైతులను గాని కార్మికులను గాని ఇతర కూలిలను గాని ఆదుకోవడంలో ముందుం డాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బిజెపి మోడీ సన్న బియ్యం పథకం

**రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి**



**కాప్రా జవహర్ నగర్ (వాస్తవ తెలంగాణ న్యూస్):** మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలోని జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో లోని బిజెపి నాయకులు రంగుల శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాలలో కరోనా సమయం నుండి ప్రతి ఒక్కరికి ఫ్రీగా రేషన్ బియ్యం సప్లై చేస్తున్న కేంద్ర ప్రభుత్వం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పంపిణీ చేసే 6 కిలోల బియ్యంలో 5 కిలోల బియ్యం నరేంద్ర మోడీ పంపిణీ చేస్తున్నారు. కేవలం 1కిలో మాత్రమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది కావున నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్క రేషన్ దుకాణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని తెలియజేయ ండం జరిగింది. ఇది ప్రజలకి నిజాలు తెలియక రాష్ట్ర ప్రభుత్వం (రేవంత్ రెడ్డి- కాంగ్రెస్) ఇస్తుంది అనుకుంటున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చేది మనిషికి ఒక 1 కిలో మాత్రమే. ఈ కార్యక్రమంలో ముత్యం సుజాత రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీ,మహేష్ గౌడ్ సెక్రటరీ, కోస్గి శివ కేశవ్ బిజెపి మాజీ వైస్ ప్రెసిడెంట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, విగ్నేష్, వీరబత్తిని బాలకృష్ణ,భాను కృష్ణ, తదితరులు పాల్గొన్నారురంగుల శంకర్ నేతరాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా.

# బిజెపి మోడీ సన్న బియ్యం పథకం

**రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి**

**కాప్రా జవహర్ నగర్ (వాస్తవ తెలంగాణ న్యూస్):** మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలోని జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో లోని బిజెపి నాయకులు రంగుల శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాలలో కరోనా సమయం నుండి ప్రతి ఒక్కరికి ఫ్రీగా రేషన్ బియ్యం సప్లై చేస్తున్న కేంద్ర ప్రభుత్వం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పంపిణీ చేసే 6 కిలోల బియ్యంలో 5 కిలోల బియ్యం నరేంద్ర మోడీ పంపిణీ చేస్తున్నారు. కేవలం 1కిలో మాత్రమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది కావున నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్క రేషన్ దుకాణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని తెలియజేయండం జరిగింది.ఇది ప్రజలకి నిజాలు తెలియక రాష్ట్ర ప్రభుత్వం (రేవంత్ రెడ్డి- కాంగ్రెస్) ఇస్తుంది అనుకుంటున్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చేది మనిషికి ఒక 1 కిలో మాత్రమే.ఈ కార్యక్రమంలో ముత్యం సుజాత రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీ,మహేష్ గౌడ్ సెక్రటరీ, కోస్గి శివ కేశవ్ బిజెపి మాజీ వైస్ ప్రెసిడెంట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, విగ్నేష్, వీరబత్తిని బాలకృష్ణ,భాను కృష్ణ, తదితరులు పాల్గొన్నారురంగుల శంకర్ నేతరాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా.



# కడప జిల్లాలో దారుణం.. 6వ తరగతి విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన కీచక టీచర్

**కడప :**మాత, పిత, గురు, దైవం అంటూ ఉంటారు. తల్లిదండ్రుల తర్వాత అంతటి గొప్ప స్థానాన్ని గురువులకు మాత్రమే ఇస్తూ ఉంటాం. అలాంటిది చదువులు చెప్పే టీచర్లే కామకోరికలతో నీతిమాలిన పనులు చేస్తే ఇంక ఆ బాధ వర్ణనాతీతం. టీచర్లు విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్న ఘటనలను ఇటీవలే చూస్తూనే ఉంటున్నాం. ఇప్పుడు ఈ తరహా ఘటనే మరొకటి చోటు చేసుకుంది.కడప జిల్లా బద్వేల్ లో దారుణ ఘటన చోటు చేసుకుంది. స్థానిక ఏవీఆర్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల కంప్యూటర్ టీచర్ పెంచలయ్య అసభ్యంగా ప్రవర్తించినట్టు ఆరోపనలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే సదరు విద్యార్థిని తల్లిదండ్రులతో తన బాధను వ్యక్తం చేసింది.దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు,
బంధువులు స్కూల్ వద్దకు చేరుకొని కీచక టీచర్ కు దేహశుద్ది చేశారు. స్కూల్ ఆవరణ లోనే కంప్యూటర్ టీచర్ ను చితకబాదారు. సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఉపాధ్యాయుడుని స్టేషన్‌కు తరలించి, విచారణ చేపడుతున్నారు.మరోవైపు ఇటీవలే లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉపాధ్యా యుడు అన్వర్‌బాషా కొంత కాలంగా నాల్గవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థినితో అసభ్య కరంగా ప్రవర్తిస్తున్నాడు. దీంతో ఆమె కుటుంబ సభ్యులకు విషయం తెలియజేసింది. తనను తరగతి గదిలోకి తీసుకెళ్లి ప్రయివేట్ పార్ట్స్‌పై చేతులు వేస్తూ అసభ్యంగా ప్రవర్తించాడని విద్యా ర్థిని వాపోయింది. ఈ మేరకు విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుడిని చితక బాదారు. దీంతో పాఠశాలలో సహచర ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# పట్టణాల అభివృద్ధికి నిధులు కేటాయించండి

**నిజామాబాద్ :** నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ పట్టణాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర గృహ నిర్మాణ పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ను ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనా రాయణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమా ర్ లు కోరారు. శుక్రవారం ఢిల్లీ నిర్మాణ్ భవన్ లోని కేంద్ర గృహని ర్మాణ, పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి కటికి తల శ్రీనివాస్ ఐఏఎస్ ని ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని జగిత్యాల నిజామాబాద్ పట్టణాల పురోగతిపై కార్యదర్శితో చర్చించారు.ఇందూర్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నగర సుందరీకరణ, రోడ్స్, పార్క్స్ వంటి నిర్మాణాల అంశాలపై కూడా చర్చించారు. ఇందుకు ప్రధాన కార్యదర్శి సానుకూలంగా స్పందించారు.

